18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 11 సెప్టెంబర్ 2024 పేజీలు : 12

## షిరిడి సాయి సన్నిధిలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః షిరిడీ సాయినాధుని సన్నిధిలో మంగళవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం హారతి సమయంలో మహారాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి రాధాకృష్ణ వికే పాటిల్‌తో కలిసి ఆయన సాయినాధుని మహా సమాధిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆయన వెంట ఓఎస్‌డి పి.వెంకటేశం, సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీ రఘుపతి రెడ్డి, నాయకులు రాములు యాదవ్, అనీల్ యాదవ్, తదితరులున్నారు.

### ఇంద్రారెడ్డి నగర్‌లో

# భారీగా బియ్యం పట్టివేత

- గ్రామాలలో ప్రజల నుండి రేషన్ బియ్యం కొనుగోలు చేసి డంపింగ్ చేసిన వైనం
- 38 టన్నుల 300 కిలోల బియ్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు





శంకర్పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం కోట్ల రూపాయలు నిధులు ఖర్చుపెట్టి బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేస్తే, కొందరు వ్యక్తులు ప్రజల వద్ద నుండి బియ్యాన్ని కొని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. నగరానికి చెందిన మహమ్మద్ ఇబ్రహీం అనే వ్యక్తి గత కొన్ని రోజుల నుండి గ్రామాలలో ప్రజల వద్ద నుండి రేషన్ బియ్యం మరియు గోధుమలను తక్కువ రేట్లకు కొని , వాటిని శంకర్పల్లి మండలం లోని ఇంద్రారెడ్డి నగర్ లో ఒక గోదాంలో నిల్వ చేసి, మహారాష్ట్రలోని మిగతా 2లో

## మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

### – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10) : మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను రజక సంక్షేమ సంఘం ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

### ★ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)ః వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా మంగళవారం జిల్లాలోని సుతారి, శామీర్ పేట్, మేడ్చల్ పెద్ద చెరువులలో ఏర్పాట్లను కలెక్టర్ గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ...నిమజ్జన విషయంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని కలెక్టర్ ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులలో లోతు ఎంతవరకు ఉంది, ఎన్ని క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారని అరా తీశారు. ప్రతి చెరువుల దగ్గర తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. మిగతా 3లో

### ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు

## మహిళా సమాఖ్య సభ్యులు బాధ్యతలు తీసుకోవాలి



### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10):ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ లో పాఠశాలల్లో పారిశుధ్య పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు, వరి ధాన్యం సేకరణ కేంద్రాల్ల చెల్లింపు ల విషయంపై జిల్లా మహిళా సమైక్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ, స్థానిక సంస్థలతో పాటు ఆదర్శ పాఠశాలల నిర్వహణ మెరుగుపరచాలని ఉద్దేశంతో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామీణ పాఠశాలకు పంచాయతీరాజ్ శాఖ పట్టణ పాఠశాలకు మున్సిపల్ పరిపాలన శాఖకు బాధ్యతలు అప్పగించడంతో పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్వహణ, మొక్కలకు నీరు పెట్టడం సమస్యగా మారిందని ఆయన అన్నారు. పాఠశాల పారిశుధ్యం పై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి పాఠశాలల నిర్వహణ బాధ్యతను అప్పగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దీనికి పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు పాఠశాల నిర్వహణ బాధ్యతలను తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాలలో మిగతా 3లో

# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా కోకాపేట్

**- సాక్షాత్తు నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మెన్ వార్డులోనే అక్రమ నిర్మాణాలు - అనుమతులేమో జీ ప్లస్ 2.. నిర్మాణాలేమో 7 అంతస్తులు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10) : టీఎస్ బీపాస్ నిబంధనలకు విరుద్ధంగా 250 గజాలలో సెల్లార్‌తో జీ ప్లస్ 7 అంతస్తుల దీనికి తోడు పెంట్ హౌస్‌ను నిర్మిస్తున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. టీఎస్ బీపాస్ నిబంధనల ప్రకారం సెల్లార్ తీయాలంటే 600 పైనే ఉండాలి కానీ కోకాపేట్‌లో ఆ నిబంధ నలు వర్తించవు.

చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు...

నార్సింగి మున్సిపాలిటీలో సాక్షాత్తు వైస్ చైర్మెన్ వార్డులోనే అక్రమ నిర్మాణాలు హోరెత్తిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన ప్రజా ప్రతినిధులు తమకేం పట్టనట్లుగా వ్యవహరించడంతో నిర్మాణదారులు రెచ్చిపోయి అడ్డగోలుగా నిర్మాణాలను చేపడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామని చెప్పే అధికారుల మాటలు ఒట్టి మాటలుగానే ప్రజలు పరిగణిస్తున్నారు. ఫిర్యాదులు చేస్తే ఫిర్యాదులకు సైతం బుట్టదాఖలు చేస్తున్నారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో తీసుకునే అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలను చేపడుతూ ఉండటంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వైస్ చైర్మెన్ వార్డులో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. 250 గజాలలో సెల్లార్ నిర్మాణంతో పాటు జీ ప్లస్ 7, పెంట్ హౌస్‌తో నిర్మాణాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. అడ్డు చెప్పాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నిర్మాణాలను అడ్డగోలుగా చేపడుతున్నట్లు స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనలకు అనుగుణంగా చేపట్టాల్సిన నిర్మాణాలలో నిబంధనలు తుంగలో తొక్కి చేపట్టే నిర్మాణాలు మున్సిపాలిటీలో ఎక్కువయ్యాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇటివల హైడ్రా సాహోసేపతంగా నిర్మాణాలను కూల్చివేస్తున్నా కొన్ని నిర్మాణాలను కూల్చివేయడంలో అలసత్వం వహిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ స్థానికులు కోరుతున్నారు.

సాక్షాత్తు వైస్ చైర్మెన్ వార్డులోనే...

మున్సిపాలిటీ పరిధిలో సాక్షాత్తు వైస్ చైర్మెన్ వార్డులోనే అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకునేవ నాధుడు కరువయ్యాడని స్థానికులు మండిపడుతున్నారు. 250 గజాలలో సెల్లార్‌తో పాటు జీ ప్లస్ 7 పెంట్ హౌస్ నిర్మాణాలను నిర్మించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా సామాన్యుడు ఒక అడుగు నిర్మాణం చేపడితేనే జే సీబీలతో దాడులకు తెగబడే అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇలాంటి నిర్మాణాలను ఎందుకు ఉపేక్షిస్తున్నారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అందే తాయిళాలకు లొంగిపోయి ఇలాంటి నిర్మాణాలకు సహకరిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం ఏర్పాటు చేసుకొని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.



## భావి తరాలకు స్ఫూర్తినిచ్చిన వనిత ఐలమ్మ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం నాడు వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేశవ్ రామ్, రజక సంఘం ప్రెసిడెంట్ ఎ. ఆంజనేయులు, జిల్లా రజక సంఘం ప్రెసిడెంట్ ఎమ్. అజయ్, బి. సి. ఫ్రంట్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మన్ నిరంజన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు, ఏడు డివిజన్లలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 10): వినాయక నగర్ కాలనీలో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను మేయర్ పారిజాత ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ ఏడవ డివిజన్లోని ఫ్రైమ్ ఫార్చ్యూన్ ఆదిత్య నగర్ కాలనీలలో ఆరవ డివిజన్లోని వినాయక నగర్ కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగా శంకర్, ఏ ఈ ఈ బిక్కు నాయక్, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జెక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, ఎదురుల ప్రతాపరెడ్డి, కాలనీవాసులు తదితరులుపాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని కొడుకు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):తన తండ్రి మందలించాడని కొడుకు అదృశ్యమైన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ పహాడీ షరీఫ్ గ్రామంలో నివాసముంటున్న మక్సూద్ ఖాన్ 10 సంవత్సరాల క్రితం తన జీవనోపాధి కోసం హర్యానా నుండి పహడి షరీఫ్ గ్రామానికి వచ్చాడు. అతనికి ముగ్గురు కుమారులు ఉన్నారు. ముగ్గురు జెసిబి డ్రైవర్లు. పది రోజుల క్రితం తన చిన్న కొడుకు మొహమ్మద్ ఇక్రమ్(16) జెసిబి పనికి వెళ్లలేదని అతనిని మందలించాడు. ఈనెల 1న 9:30 గంటలకు అతని కొడుకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తన కొడుకు తిరిగి రాకపోవడంతో అతని మొబైల్ నెంబర్ కు కాల్ చేయగా అతను తిరిగి వస్తానని చెప్పాడు. కానీ అతను తిరిగి రాలేదు. తన కొడుకు అదృశ్యంపై మక్సూద్ ఖాన్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు అందులోని అంశాల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇంద్రారెడ్డి నగర్‌లో భారీగా బియ్యం పట్టివేత

***మొదటిపేజీ తరువాయి...*** నాగపూర్‌కు బియ్యాన్ని మరియు గోధుమలను సరఫరా చేస్తున్నాడు. మంగళవారం రోజున టాస్క్ ఫోర్స్ మరియు సివిల్ సప్లై అధికారులు పక్క సమాచారంతో ఇంద్రా రెడ నగర్ లో బియ్యం నిల్వ ఉన్న గోదాం పై దాడులు చేశారు. అక్కడ నిల్వ ఉంచిన 38 టన్నుల 300 కిలోల బియ్యం, 11 టన్నుల 250 కిలోల గోధుమలను పట్టుకొని, వాటిని చేవెళ్లలోని ప్రభుత్వ గోదాముకు తరలించారు. బియ్యం మరియు గోధుమలను కొని నిల్వ ఉంచిన మహమ్మద్ ఇబ్రహీం కు చెందిన నాలుగు వాహనాలు మరియు డ్రైవర్లను పట్టుకొని టాస్క్ ఫోర్స్ అధికారులు పోలీసులకు అప్పగించారు. నిర్వహించిన వారిలో టాస్క్ ఫోర్స్ కు చెందిన అధికారులు శశిధర్ రాజు, అంజయ్య మరియు సివిల్ సప్లై అధికారులు రఘునందన్, రవీందర్ నాయక్ ఉన్నారు. రేషన్ బియ్యాన్ని ఎవ్వరూ పక్కదారి పట్టించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహమ్మద్ ఇబ్రహీం మరియు వారి అనుచరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని మోకిలా సిఐ వీరబాబు, ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

## సి.ఐ జగదీష్‌కు బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన జగదీష్‌కు మంగళవారం బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, బ్రాహ్మణపల్లి మాజీ ఉపసర్పంచ్ నారకట్ల వెంకటయ్యయాదవ్, కాంగ్రెస్ నాయకులు జెల్ల రమేష్‌గౌడ్ తదితరులతో కలిసి సి.ఐని శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ప్రజా శాంతియుత జీవనానికి ఎలాంటి విఘాతం కలుగకుండ పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టి అసాంఘీకశక్తుల పట్ల నిర్దయగా వ్యవహరించాలని కోరారు. సి.ఐ ని సత్కరించినవారిలో బ్రాహ్మణపల్లితో పాటు వివిధ గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

# మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

***మొదటిపేజీ తరువాయి...*** తెలంగాణ వీర వనిత, ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప యోధురాలన్నారు. 1895లో రాయపర్తి మండలం కిష్టాపురంలో సెప్టెంబర్ 26న జన్మించిన ఐలమ్మకు పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో వివాహం జరిగిందన్నారు. చాకలి ఐలమ్మకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నార న్నారు. కులవృత్తిని జీవన ఆధారంగా చేసుకొని జీవించిందన్నారు. మల్లంపల్లి కొండలరావుకు చెందిన నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసిందన్నారు. స్థానిక పట్వారీ పొలంలో కూలీ పనులకు రాలేదని, ఐలమ్మ కమ్యూనిస్టుల్లో చేరిందని దేశ్‌ముఖ్‌కు ఫిర్యాదు చేశారన్నారు. ఐలమ్మ సాగు చేసిన పొలాన్ని తన పేరున రాయించుకొని, ఆ పొలం తనదేనని, ఆ పంటకూడా తనదేనని తన మనుషులను సంఘం సహకారంతో బలగాలను వెనక్కి పంపిన ఐలమ్మ కోర్టులో కేసు వేసి ప్రముఖ న్యాయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో గెలిచిందన్నారు. తన భూమిని దేశ్‌ముఖ్ గుండాల నుంచి కాపాడుకుందన్నారు. నాడు వారు చేసిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది అయిందన్నారు. అదే సోరాట స్ఫూర్తి మలిదశ తెలంగాణ ఉద్యమానికి తోడ్పాటుగా నిలిచిందన్నారు. ఒక నిరక్షరాలు వీరవనితగా మారి అన్యాయాలను ఎదురొడ్డి పెత్తందారులను తరిమికొట్టిన ఘనత చాకలి ఐలమ్మ సొంతమన్నారు. ఆనాటి నుంచే ఈ ప్రాంతానికి పోరాట తెగువ ఎక్కువని, ఐలమ్మ స్ఫూర్తితో యువత, ప్రజలు ఓటు అనే ఆయుధంతో నియంతలను తరిమి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు విట్యాల పెంటయ్య, గౌరవ అధ్యక్షుడు నందిగామ రాంచందర్, తాలూకా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డిగూడ అశోక్, శేఖర్, చించోడ్ అనంతం, జంగం మల్లేష్, ఆంజనేయులు, మాణిక్యం, నర్సింహా, శివ, జుట్టు బాలరాజ్, రామస్వామి, దేవగిరి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బాబర్‌ఖాన్, అన్వర్, జగదీశ్వరప్ప, వీరేశం, కృష్ణారెడ్డి, సురేష్‌రెడ్డి, కేకే కృష్ణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### ● కుల్కచర్లలో ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): నైజాం పాలకులకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పారిశ్రామిక వేత్త, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక,బహుజన బిడ్డ చాకలి చిట్యాల ఐలమ్మ 39 వ వర్ధంతిని కుల్కచర్ల మండల రజక సంఘం మండల అధ్యక్షుడు టి.రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, మాజీ సర్పంచులు చాకలి ఆంజనేయులు, జోగు వెంకటయ్య గౌడ్, బిజెపి జిల్లా నాయకులు గాదె మహీపాల్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చెలిమిళ్ల చంద్రలింగం, గుండుమళ్ళ నర్సింహులు మాజీ కో ఆప్షన్ సభ్యులు జలీల్, ఘనపూర్ రాంచంద్రయ్య,డైరెక్టర్ కొండయ్య, రజక సంఘం నాయకులు, గ్రామ అధ్యక్షులు లక్ష్మయ్య,ఉపాధ్యక్షులు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి వెంకటయ్య కార్యదర్శులు టి.గోపి,శ్రీనివాస్ భీమయ్య,రాజు,గోపి,రాములు మహిపాల్, హన్మంత్,ఆంజనేయులు బాలరాజు,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ శిశు మరణాలు నివారించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): మాతృ,శిశు మరణాలను నివారించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాతృ మరణాలు, శిశు మరణాల సమీక్ష సమావేశంలో డా. రఘునాథ స్వామి మాట్లాడుతూ... శిశు మరణం గానీ మాతృ మరణం గానీ జరిగినప్పుడు మరణానికి గల కారణాలు తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ గర్భిణీ స్త్రీలు సంపూర్ణంగా తీసుకునేలా చూడాలన్నారు. రక్తహీనతతో బాధపడకుండా చూడాలని తెలిపారు. తల్లి బిడ్డల వైద్య సేవల విషయంలో రెండు శాఖలు సమన్వయం చేసుకొని తల్లి బిడ్డల ప్రాణాలను కాపాడాలన్నారు. మాతృ మరణం జరిగినప్పుడు జిల్లా నోడల్ టీం క్షేత్రస్థాయిలకి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీ ని 12 వారాల లోపు రిజిస్టర్ చేసుకొని ఆమెకు అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించాలని కోరారు. ఏ తల్లి ప్రసవానంతరం అధిక రక్తస్రావంతో మరణించకూడదని, ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని ప్రమాదకర లక్షణాలు ఉన్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో... కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్: శోభారాణి, డాక్టర్:సత్యవతి, పీడియాట్రిక్ సివిల్ సర్జన్ డాక్టర్: శివ కిరణ్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్: సరస్వతి, ప్రోగ్రాం అధికారి డా. చంద్రకళ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రోగ్రాం అధికారి డాక్టర్: గీత ప్రసాద్, తెలంగాణ డయగ్నోస్టిక్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్: పద్మావతి, జవహర్ నగర్, కీసర, ఉప్పల్, నారపల్లి, శ్రీరంగవరం, కుషాయిగూడ, కుత్బుల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# మరుగుదొడ్లు లేని పాఠశాల

### ● నవాబ్ పేట్ మండలం గొల్లగూడ పాఠశాల ఈ పరిస్థితి ● అమ్మఆదర్శ కార్యక్రమంలో నైనా మరుగుదొడ్ల, మూత్రశాలలు నిర్మించాలి ● అధికారులను ప్రజాప్రతిథులను కోరుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు



నవాబ్పేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 10): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతమైన విద్యను అందిస్తానంటూ విద్యా సంవత్సరం ప్రారంభంలో విస్తృత ప్రచారం చేసే అధికారులు.. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో మాత్రం దారుణంగా విఫలమవుతున్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం గొల్లగూడ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో మూత్రశాలల, మరుగుదొడ్ల సమస్య తీవ్రత కారణంగా అనేకమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటేనే ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల ఇంటి దారి పడుతున్నారు.

**జాడలేని మరుగుదొడ్లు..మూత్రశాలలు**

గొల్లగూడ ప్రాథమిక పాఠశాలలో నూతన భవనం నిర్మించి అన్ని వసతులు కల్పించిన మరుగుదొడ్లు నిర్మించడం మాత్రం మరిచిపోయారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులు బహిర్భూమికి వెళ్లాలంటే బయటకు వెళ్లక తప్పడం లేదు. ఇందుకు పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడమే కారణంగా చెప్పవచ్చు. కాగా ఉపాధ్యాయులు, విద్యార్థులు (బాలురు) బయటకు మూత్రం చేసి వస్తున్నప్పటికీ బాలికలు ,టీచర్లకు చెప్పుకోలేనంత ఇబ్బందులు తప్పడం లేదు. విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలో అర్థం కాక ఒంటికి, రెంటికి ఇంటికే వెళ్తున్న దుస్థితి. దింతో పాఠశాలలో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. నూతనంగా భవనం నిర్మించే సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకునీరత్తినట్లు వ్యవహరించడం మూలంగా గొల్లగూడ స్కూల్లో మూత్రశాల సమస్య ఏర్పడిందని విమర్శలు చేశారు. ఇప్పటికే



పాఠశాలలో మరుగుదొడ్ల,మూత్రశాలల సమస్య పై స్థాయి అధికారుల దృష్టికి వెళ్లిందని అధికారులు సమస్య ఉందని తెలిసిన కూడా పరిష్కార దిశగా అడుగులు వేయడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు చొరవచూపి అధికారులతో కలిసి వెంటనే మూత్రశాలలు,మరుగుదొడ్లు మంజూరు చేసి నిర్మించాలని కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్టాండ్లో సౌకర్యాలను కల్పించాలి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 10): కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని టీడీపీ జిల్లా ప్రచార కార్యదర్శి తలారి శేఖర్ అన్నారు. బస్టాండ్లో ప్రయాణికులకు సరైన మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదే విధంగా బస్టాండ్లో పందుల స్వైర విహారంతో బస్టాండ్ పరిసరాలు దుర్గంధ భరితంగా మారాయని ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.



## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి



నిమజ్జన ఏర్పాట్ల పై సూచనలు ఇస్తున్న.. అదనపు కలెక్టర్

***మొదటిపేజీ తరువాయి...*** అదేవిధంగా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలు ఎంత మంది వస్తారనే అంచనాతో సరిపడా మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు ఒకే చోట నిలిచిపోకుండా దగ్గరగా ఉన్న చెరువులకు మళ్లించాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామి, డిప్యూటీ తహసీల్దారు సునీల్, ఇరిగేషన్ ఈఈ సునీత, ఎంపీడీఓలు వసంత లక్ష్మి, మమతాబాయి ఉన్నారు.

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పర్యటన...**

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మంగళవారం పలు చెరువులను పరిశీలించారు. జిల్లాలోని కాప్రా, సఫిల్ గూడ, అల్వాల్ చెరువులను సందర్శించి, నిమజ్జనం ఏర్పాట్లపై ఆరా తీశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజు, తహసీల్దార్లు సుచరిత, రాములు, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు, పరామర్శించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు మహిళా సమాఖ్య సభ్యులు బాధ్యతలు తీసుకోవాలి

***మొదటిపేజీ తరువాయి...*** విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతినెల 3 వేల నుండి 20 వేల రూపాయల వరకు పాఠశాలల నిర్వహణ నిమిత్తం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులకు పూర్తి చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు పూర్తి అయ్యి, ఎంబి (మెజర్మెంట్ బుక్) రికార్డు పూర్తయిన వారికి తప్పనిసరిగా చెల్లింపులు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలో 2021 రబీ నుండి 5 సీజన్లుగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను నిర్వహించిన మహిళా సంఘాలకు రావలసిన సర్వీస్ ఛార్జీలకు (కమిషన్) సంబంధించి 2 కోట్ల 47 లక్షల రూపాయలను మంజూరు కావడం జరిగిందని, వీటిని మహిళా సంఘాలకు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని, ఆసక్తిగల మహిళలు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఏపిడి సరోజ, డిపిఎం రాంమూర్తి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలవేలు, వివిధ మండలాల మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాలిటీ విలీన గ్రామాల నుండి రికార్డులు స్వాదీనం



ప్రతాప్ సింగారం పంచాయతీ కార్యదర్శి నుండి రికార్డులు స్వాదీనం చేసుకుంటున్న కమిషనర్.

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(సెప్టెంబర్ 10) : ఘట్కేసర్ మండల పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు లోపలి గ్రామాలు అయిన చౌదరిగూడ, వెంకటాపూర్, కొర్రెముల, ప్రతాప్ సింగారం, కాచవాని సింగారం గ్రామాలను ప్రభుత్వం పోచారం మున్సిపాలిటీలో విలీనం చేయంగా ఈ మేరకు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ వీరా రెడ్డిలు మంగళవారం గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల నుండి గ్రామంలోని పలు రికార్డులు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ప్రత్యేక అధికారి నారాయణ, కార్యదర్శులు కవిత యాదవ్, శశి కుమార్, సునీత, మల్లారెడ్డి, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, మున్సిపాలిటీ ఏఈ మహిపాల్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వాణి, నాయకులు కొంతం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, అబ్బవతి నర్సింహా, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఎదగాలి : ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10) : చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు ఎదిగి ఆత్మగౌరవాన్ని చాటుకోవాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం

**– ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే**

ముందు ఉన్న ఐలమ్మ విగ్రహానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలిసి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రజాస్వామ్యానికి స్ఫూర్తిగా నిలిచాయన్నారు. భూమికోసం, భూక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, తెలంగాణ పౌరుషం, అస్థిత్వాన్ని ఆత్మగౌరవాన్ని పెంపొందించాయన్నారు. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించిందని, ఆమే ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరురాలు ఐలమ్మ అని, ఐలమ్మ ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, కౌన్సిలర్‌లు కానుగు అంతయ్య, బచ్చలి నర్సింహా, నాయకులు జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, చెరుకు శివ, తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసిత రైతులందరికి పరిహారం అందేలా ఎమ్మెల్యే హామి

- కెఎల్ఐ డి-82 ఉపకాలువ భూనిర్వాసితుల వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి
- వివరాలు తెలిపిన కాంగ్రెస్‌జిల్లా నాయకులు సూధిని కొండల్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10):మాడ్గుల మండలంలోని నాగిల్ల వరకు సాగునీటిని అందించేంద్కు గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో చేపట్టిన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి-82 ఉపకాలువ భూనిర్వాసిత రైతులందరికి ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా చర్యలు చేపట్టనున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామి ఇచ్చారని కాంగ్రెస్ జిల్లా నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు తెలిపారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల భూనిర్వాసిత రైతులు మంగళవారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కసిరెడ్డిని కలిసి ప్రభుత్వం నుండి పరిహారం అందక ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారని వారు వెల్లడించారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధితశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే డి-82 ఉపకాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులందరికి తక్షణమే పరిహారం అందిచేలా చూస్తానని హామి ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసి



వినతిపత్రం అందజేసినవారిలో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, మాజీ వార్డుసభ్యులు, నాయకులు, రైతులు జల్లెల మల్లేష్‌యాదవ్, నూనె పర్వతాలు, సూధిని కృష్ణారెడ్డి, నూనె తిరుపతయ్య, బత్తుల వెంకట్‌రెడ్డి, కదరి వెంకటయ్య తదితరులు ఉన్నట్లు కాంగ్రెస్ జిల్లా నేత ఎస్.కె.ఆర్, మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు తెలిపారు.

## శబాష్ పోలీస్ కొందుర్గ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 10) : శాంతి భద్రతల పరిరక్షణనే కాదు రోడ్డు ప్రయాణికుల సౌకర్యం బురద మయంగా ఉన్న రోడ్డును మట్టి వేసి చదును చేయడంతో పలువురు ప్రయాణికులు, శబాష్ పోలీస్ అన్నలు అని అభినందనలు తెలిపారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలోని ఇటివల కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్డు బురదగా మారడంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. ప్రజల అవస్థలు చూసి పోలీస్ అన్నలు రోడ్డుపై మట్టి వేయించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చారు. కొందుర్గు పోలీసులు మానవత దృక్పథంతో బురదగా ఉన్న రోడ్డు పై మట్టి పోసి రోడ్డు ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడారు.

## ఎమ్మెల్యే పట్ల బీజేఎంసీ 13 వ వార్డు కార్పొరేటర్ వ్యాఖ్యలు తగవు

**– 13 వ వార్డు కంటెస్టెడ్ కార్పొరేటర్ కొరివి అంజలి గణేష్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10) : బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ వార్డు లలో జరిగిన అభివృద్ధి పనుల నిమిత్తం వచ్చిన ఎమ్మెల్యే పట్ల 13 వ వార్డు కార్పొరేటర్ వ్యాఖ్య లు తగవని 13 వ వార్డు కంటెస్టెడ్ కార్పొరేటర్ కొరివి అంజలి గణేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు మాట్లాడుతూ.. 13 వ వార్డులో రోడ్డు ప్రారంభోత్సవానికి నిర్ణయించిన సమయానికే ఎమ్మెల్యే వచ్చారన్నారు. కానీ స్థానిక కార్పొరేటర్ తనకు సమాచారం లేదంటూ ఎమ్మెల్యే కాన్వాయ్‌ను అడ్డగించి శాలువాతో సన్మానించి, తనకు ఎలాంటి సమాచారం లేదని నిందించడం తగదన్నారు. నేను నీ మనిషినే అని చెప్పుకుని ఎమ్మెల్యే ముందు మెప్పు పొంది ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయిన తరువాత అధికార పార్టీకి, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా బైఠాయించి నిరసన తెలియజేస్తూ పత్రికలలో ప్రకటించడం బాధకరమన్నారు. ఎమ్మెల్యే ముందు ఒకలా, ఆయన వెనుకాల మరోలా ప్రవర్తించడం వెనుక ఎవరి లాభం దాగి ఉందని ప్రశ్నించారు. ఈ విధంగా పత్రిక ప్రకటనలు చేయడం సిగ్గు చేటన్నారు. ఇకనైనా 13 వ వార్డు కార్పొరేటర్ తమ వైఖరిని మార్చుకొని ఏదో ఒక వర్గం వైపు ఉంటే బాగుంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నూతన భాద్యతలు చెపట్టిన అధికారులకు శుభాకాంక్షలు..



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 10)ః మణికొండ మున్సిపల్‌లోని వాటర్ బోర్డు కార్యలయంలో నూతనంగా వాటర్ వర్క్స్ మేనేజర్‌గా రామక్రిష్ణారెడ్డి కొత్తగా భాద్యతలు చెపట్టడంతో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ కె. రామక్రిష్ణారెడ్డి పాల్గొని మేనేజర్ రామక్రిష్ణారెడ్డితో పాటు జనరల్ మేనేజర్ మహేందర్ నాయక్ , డిప్యూటి జనరల్ మేనేజర్ మహేష్ రావులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్‌లోని సమస్యలతో ఉన్న వాటర్ వర్క్స్‌ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని కొరారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొళ్ళు శ్రీరాములు, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీరప్ప, కౌన్సిలర్ వసంత్ చౌహన్, నాయకులు ఏర్పుల కుమార్, శ్రవణ్, గంగాధర్, ఆరిఫ్, రాజేశ్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ కాలనీ 17వ వార్డులో భక్తిశ్రద్ధలతో బొజ్జగణపయ్యకు పూజలు నిర్వహిస్తున్న జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ




కందుకూరు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 10):తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సోమరాజు వెంకటేష్, మండల రజక సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని చెప్పారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా వారి జయంతిని నిర్వహిచుకోవాలని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహ సాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మొగిల్ల కిషన్,మండల ప్రచార కార్యదర్శి సురేందర్, రాష్ట్ర నాయకులు మల్లేష్, పెండ్యాల కృష్ణ ఏ నరసింహ కే రమేష్, జనార్ధన్, వెంక టేష్, సత్తయ్య, నరేష్, గణేష్, బాలకృష్ణ, రమేష్, శ్రీకాంత్, అంజయ్య పాల్గొన్నారు.

## నిమజ్జనానికి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో శైలజారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 10): వినాయక నిమర్జానానికి ఏర్పాట్లను మంగళవారం కేసి తండా , అమీర్‌పేట్ చెరువులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...నిమజ్జనానకి అన్ని ఏర్పాటల్లను చేయాలని అన్నారు. అనంతరం ఆదర్శ పాఠశాలను కళాశాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు,ఎంపీఓ రవీందర్ రెడ్డి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ కాలనీ 19 వ వార్డులో ఉమ్మడి ఉత్సవ గణేష్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

## తాండూరులో రేపు జరుగనున్న

# వినాయక నిమజ్జనంకు పోలీస్ బందో బస్తు

● ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి
● 370మందితో బందో బస్తు
● తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములో రేపు గురువారం జరుగనున్న వినాయక నిమజ్జనం. కు సంబంధించి భారీగా పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేసినట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు తాండూరు పట్టణంలో ఎప్పటి మాదిరిగానే ఇదోవ రోజు వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుంది అని ఆయన చెప్పారు తాండూరు లో దాదాపుగారెండు వందల అరవై కి పైగా విగ్రహాలు ఉన్నాయి అని ఆయన అన్నారు టౌన్‌లోనీ ప్రధాన ప్రాంతాలలో పాటూ అన్నీ వార్డులలో వినాయకులను ప్రతిష్టించారు అని డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు నిమజ్జనం కు సంబంధించి దాదాపుగా అన్ని చోట్లా ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది అని ఆయన చెప్పారు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాలతో ఎప్పటికప్పుడు అన్నీ చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు జిల్లా పోలీస్ లతో పాటు పక్క జిల్లాల నుంచి పోలీస్ అధికారులు, సిబ్బంది వస్తున్నారు అని ఆయన చెప్పారు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి కూడా నిమజ్జనం రోజు ఇక్కడనే ఉంటారు అని అన్నారు తాండూరులో ప్రతిష్ఠించిన వినాయకులను పట్టణ సమీపం లోని యాలల్ మండలము కోకట్ కాగ్న నదిలో నిమజ్జనం చేయడం జరుగుతుంది



అని ఆయన అన్నారు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు కూడా ఎక్కడ ఇబ్బందులు రాకుండా సజావుగా విగ్రహాలను నిమజ్జనం కు తరలించడానికి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ కోరారు ఎక్కడైనా ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం అని డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ లకు సహకరించాలి అని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రమాణాలపై శ్రద్ధ పెట్టండి

● విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక విద్య బలమైన పునాది ● తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



స్కూల్ రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చర్యలు చేపడుతుం దని ఈ దిశగా ఉపాధ్యాయులు మరింత బాధ్యతయుతంగా పనిచే యాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సూచించారు. మంగళవారం జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాల కరణ్ కో ట్ ఆకస్మిక తనికి చేశారు తరగతి గదులు పరిశీలించారు విద్యార్థులతో తరగతి గదులలో ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను ప్రశ్నలు వేసి సమాధానాలు అడిగారు యాత్రలతో సరదాగా కాసేపు గడిపి విద్యార్థులకు ఉపాధ్యాయుడు లేక బోధించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన స్టోరేజ్ స్టాక్ రూమును పరిశీలించారు స్టాక్ రూములు బియ్యాన్ని నిలువ ఉంచడం, విద్యార్థులకు పెట్టి ఆహారాలని పరిశుభ్రంగా ఉంచకపోవడంతో ప్రధానోపాధ్యాయులు రమేష్ పై అసహనం వ్యక్తం చేశారు మరోలా తనిఖీకి వచ్చినప్పుడు ఈ రకంగానే పెడితే తమరిపై చర్య తీసుకుంటామని హెచ్చరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన మద్దన్న భోజనాన్ని అందించే బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని తెలిపారు ముఖ్యంగా విద్యార్థినిలకు మరుగుదొడ్లు, పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వము



నుండి అందిస్తున్న యూనిఫాములు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలను తదితర సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను బోధించిన అనంతరం విద్యార్థులు ఆ పాఠంశాలను నమోదు చేసుకున్న నోటు పుస్తకాలను ఉపాధ్యాయులు పరిశీలించి తప్పొప్పులను సర్దితే విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక విద్య బలమైన పునాది అని ప్రాథమిక విద్యను అభ్యసించే ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఆటపాటల ద్వారా మెరుగైన విద్య బోధన చేయడంలో ఉపాధ్యాయులు కీలకమని ఈ దిశగా ఉపాధ్యాయులు పనిచేసే విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు తోడుబాటును అందించాలన్నారు విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎంపీ ఓ ఆన ందరావు, జూనియర్ అసిస్టెంట్ మాణిక్ రావు, గ్రామ పెద్దలు శరన్ బసప్ప, సుధా కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన స్టోరేజ్ రూమును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

# ఎమ్మెల్యే ఆదేశాలతో జనగాంలో తీరిన తాగునీటి సమస్య

● ప్రజలకు ఎలాంటి సమస్య రానివ్వకండి ● అధికారులను ఆదేశించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్10)ఃప్రజలకు ఎలాంటి సమస్య రానివ్వకండి, అవసరం అయితే నా స్పెషల్ ఫండ్ వాడుకోండని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, కావున అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చాలని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని తెలిపారు. జనగాం గ్రామంలో నీటి సమస్య ఉన్నట్టు, కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయిని నారాయణ్ రెడ్డి సోమవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ అవసరం అయితే తన స్పెషల్ ఫండ్ నుండి డబ్బులను వాడుకొని సమస్య తీర్చాలని నారాయణ్ రెడ్డికి తెలిపారు.దీంతో వైస్ చైర్మన్ చొరవ తీసుకొని, గ్రామ కార్యదర్శికి ఆదేశించి సమస్యను తీర్చారు. ఇక మీదట ఎలాంటి సమస్య వొచ్చిన ఎమ్మెల్యే అండతో తీరుస్తాను అని తెలిపారు.ఆదేశించిన వెంటనే స్పందించి సమస్యను తీర్చడంలో సహకరించిన పంచాయతీ సిబ్బందికి గ్రామ కార్యదర్శి ని అభినందించారు.



ఎమ్మెల్యే ఆదేశాలతో బోరుకు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం.



రిపేర్ అనంతరం నీరు పోస్తున్న దృశ్యం.

## గణపయ్య పూజలో దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్



పూజ వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ

దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః
దోమ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనిలో గత నాలుగు రోజులుగా కొలువు దిరిన గణనాథునికి దోమ మండల ఎస్సై ఆనంద్ కుమార్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వినాయక ప్రతిష్టాపన నుండి నిమర్జన కార్యక్రమాల వరకు మండల ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా చిన్న పిల్లల ను దూరంగా ఉంచాలని సూచిస్తూ మండల ప్రజలు సమన్వయంతో పోలీసులకు సహకరించాలని దోమ ఎస్సై ఆనంద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగి రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జాకటి వెంకటయ్య, పండితులు గౌరారం రాఘవేందర్ రావ్,హెడ్ కానిస్టేబుల్ భీమ్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఈడిగి చంద్రశేఖర్ గౌడ్, కార్యదర్శులు బోయిని వెంకటయ్య, గొడుగు రమేష్, హర్ష, రాజు, మహిపాల్ గౌడ్,బస్వరాజ్,శ్రీకాంత్, ఋషు, పోలీసు సిబ్బంది, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దోమ మండల్ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుగా గోవర్ధన్



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః వికారాబాద్ జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలి- ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప నేడు వికారాబాద్‌లో జరిగినటువంటి భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా ఓబీసీ సమావేశంలో ఓబీసీ మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్నఈశ్వరప్ప మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాలలో అత్యధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదును చేసి భారతీయ జనతా పార్టీని బూతు స్థాయి నుండి బలోపితం చేసి రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి నుండి అత్యధిక స్థానాలు గెలిచేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి భాను ప్రకాష్ సహ ఇంచార్జి సార కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొప్పి శ్రీహరి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంత కుమార్ కార్యదర్శి కాసుల శ్రీనివాస్ పరిగి అసెంబ్లీ కన్వీనర్ తుప్ప విజయకుమార్ అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు వివిధ మండలాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో దోమ మండల ఓబీసీ అధ్యక్షులుగా గోవర్ధన్‌ను నియమించారు.

# మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందిస్తున్న మత్స్య సహకార సంఘం నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)ః మత్స్య సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ ఆపత్కాలంలో అండగా ఉంటామని ముజాహిద్ పూర్ గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పి.అనంతయ్య,బిఎస్ ఆంజనేయులు అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం సభ్యుడు వేముల ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం సంఘం తరపున 5వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం కార్యదర్శి భీమయ్య,సభ్యులు ఆంజనేయులు, కృష్ణయ్య, రాములు, రాతికింది రాజు, సందని బిచ్చయ్య,ముసలి.భీమయ్య,కాకి బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్లో బడా వినాయకున్ని దర్శించుకున్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 10): బడంగ్పేట్లో వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడా విఘ్నేశ్వరుని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన వీరాంజనేయ భక్త సమాజం అధ్యక్షుడు సామ బాబుల్ రెడ్డి సభ్యుల ఆధ్వర్యంలో బడా విఘ్నేశ్వరుని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఆదిదేవుని కృపాకటాక్షాలతో ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఆయనతో పాటు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, రామకృష్ణారెడ్డి, వీరాంజనేయ భక్త సమాజం కమిటీ సభ్యులు, బడంగ్పేట్ ప్రజలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. వీరాంజనేయ భక్త సమాజ సభ్యులు గణనాథుని దర్శించుకోవడానికి విచ్చేసిన అతిధులై పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డినీ శాలువాతో సత్కరించి అనంతరం లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, బడంగ్ పేట కార్పొరేషన్ కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## కోదండ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నేతలు



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 10): తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ గా నియమితులైన ముదిరెడ్డి కోదండ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్ గుప్తా, యాచారం కాంగ్రెస్ పార్టీ నేతలు ఉప్పల శ్రీనివాస్ గుప్తా హైదరాబాదు గండిపేటలో లెజెండ్ హిల్స్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంతో , శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యాచారంలో రెవిన్యూ సమస్యల పైన దృష్టి సారించాలని ఆయనతో నేతలు మాట్లాడారు. యాచారంలో సుమారు 2 వేల మంది రైతుల భూ సమస్యలు తమ దృష్టికి వచ్చినయాన్ని రెవెన అధికారులతో మాట్లాడి రెవిన్యూ సమస్యలను పరిష్కరించేటట్లు ప్రయత్నం చేస్తానని యాచారం కాంగ్రెస్ పార్టీ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ ఉద్యమం ఆగదు

- కాంగ్రెస్ పార్టీ ఫార్మా రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కు వినతి పత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభ ఎన్నికల్లో ఫార్మా రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఫార్మా కమిటీ అధ్యక్షుడు నేనావత్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నగరంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కు ఫార్మా వ్యతిరేక కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఫార్మాసిటీ రద్దు చేయాలని, భూములు ఇవ్వని రైతుల భూముల సేకరణ రద్దు చేయాలని, రైతుల భూములపై తమ హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. హైకోర్టులో వేసిన హప్పిలను వెంటనే ఉపసంహరించుకోవాలని రైతుల కోరారు. ఫార్మా రైతులకు అండగా నిలవాలని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి రథసారథి నాయకత్వం వహించారు. ఫార్మా ఉద్యమానికి ముఖ్యపాత్ర నిర్వహించాలని రైతులందరూ కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె వినయ్ కుమార్, దార సత్యం, మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి, అనసూయ, వినోద్ రెడ్డి, గణేష్ ,కళ్ళు కొండల్, మధుకర్ రెడ్డి, ఆరెపల్లి శ్రీశైలం, సందీప్ రెడ్డి, సరస్వతి కవుల, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు పొంగి పొర్లుతున్న పటించుకోని అధికారులు



షాబాద్ మండల కేంద్రంలోని వీధులలో డ్రైనేజీలు నిండి పొంగిపొర్లుతున్నాయి. రోడ్డుపై వెళ్తుంటే మురుగునీరు అంతా రోడ్డుపై ఉండటంతో దుర్గంధమైన వాసన విపరీ తంగా వస్తుంది. డ్రైనేజీలు నిండడంతో సీసీ రోడ్డు కాస్త నీటి కుంటలా మారిందని స్థానికులు వాపోతు న్నారు. రోడ్డుపై వెళ్లడానికి పాదచా రులు,ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. డ్రైనేజీలు క్లీన్ చేయాలని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి మరి?.

## ఇర్విన్‌లో ఘనంగా వీరనారీ చాకలి ఐలమ్మ వర్ధంతి

★ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన వివిధ పార్టీలు, సంఘాల నాయకులు



మాడ్గుల , మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో మంగళవారం సాయుధ తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని రజకసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, రజక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డు శంకర్, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరనారీ ఐలమ్మ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రజాకార్ల అణిచివేతలు, అఘాయిత్యాలకు ఎదురొడ్డి పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో అట్టడుగువర్గాలన్ని సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డు యాదయ్య, పగడాల కొండయ్య, పగడాల నరేష్, పగడాల వెంకట్‌నారి, వెంకటేష్, చెంగోలు నరేష్, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పాలకూర్ల శ్రీనివాస్‌గౌడ్, కె.శ్రీను, గుండె వెంకటేష్ గౌడ్, ఎరుకలి శివకుమార్ గౌడ్, హరీష్ రెడ్డి, కంచుకట్ల రాము, దామర్ల శ్రీను, శేఖర్, కొప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):వినాయక నవరాత్రుల సందర్భంగా జల్ పల్లి పురపాలిక పరిధి శ్రీరామ కాలనీలో పలు మండపాలలో భక్తులు నాలుగవ రోజు గణపయ్యకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు.



శ్రీరామ కాలనీ,రిలయన్స్ కాలనీలో రాజే మిత్ర మండల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపయ్యకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు.



శ్రీరామ కాలనీ 17 వార్డులో భక్తులను ఆకర్షించిన ఈగల్ ఫైటర్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ప్రతిష్టించిన గణనాథుడు.



శ్రీ సాయి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, చిన్నారులు.

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 10) :రాష్ట్రం లో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలను మల్ రెడ్డి రంగారెడ్డి ఆకస్మికంగా తనికి నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి సంగారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల నిర్మాణ విషయమై జిల్లా విద్యాధికారి (డిఈఓ) తో ఫోన్ లో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నట్టువంటి సమస్యలను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాల పరిశుభ్రత, టాయిలెట్స్ విషయం పై స్థానిక మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి కి తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం స్థానిక ఎల్లమ్మ గుడి ప్రాంగణం లోని వినాయక మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొన్ని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్,వంగేటి గోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తొర్రూర్ గ్రామ యువకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కోడలు పుట్టింటి నుంచి తిరిగి రాలేదని అత్త ఆత్మహత్య



శంకరపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) తన కోడలు పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదని అత్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంకరపల్లి మండలం టంగుటూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టంగుటూరు గ్రామానికి చెందిన ఉమాకాంత్ కు, పొద్దుటూరు కు చెందిన లావణ్యతో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆరు నెలల క్రితం భార్య భర్తలు గొడవ పడడంతో కోడలు తన ఇంటికి తిరిగి రావడం లేదని మనస్థాపనతో అత్త అయిన ఎస్. మానెమ్మ (45) తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మోకిల సీఐ వీరబాబు, ఎస్సై కోటేశ్వరరావు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యా వికాస్ సమితి ట్రస్ట్ భూముల్లో ఇతరుల జోక్యం ఎందుకు?

● కొందరు స్వార్ధపరులు లేని పోనివి సృష్టిస్తున్నారు
● పీపుల్స్ కళాశాల ప్రతినిధుల వెల్లడి



మీడియా సమావేశంలో పాల్గొన్న నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)ః తాండూరులోనీ పీపుల్స్ డిగ్రీ కళాశాల కు సంబంధించి న విద్యా వికాస్ సమితి ట్రస్ట్ భూముల్లో ఇతరుల జోక్యం ఎందుకు అని ఆ కళాశాలకు చెందిన ప్రతినిధులు పేర్కొన్నారు తాండూరు పట్టణంలోని సిండికేట్ కార్యాలయంలో మంగళవారం నాడు సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ ఉత్తం చంద్, సభ్యులు రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి స్వర్గీయ మాణిక్ రావు గతంలో పీపుల్స్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారని వారు గుర్తు చేశారు. తర్వాత విద్యా వికాస్ సమితి ట్రస్ట్ ను ఏర్పాటు చేసి తాను చైర్మన్‌గా మరి కొందరిని సభ్యు లుగా నియమించుకున్నారు అని వారు అన్నారు. కొన్నీ ఏళ్ల తర్వాత మాణిక్ రావు రెండవ భార్య ఇందులో జోక్యం చేసుకోవడంతో మాణిక్ రావు కుటుంబంలో గొడవలు ప్రారంభం అయ్యాయని అన్నారు. మాణిక్ రావుకు రెండవ భార్యను అని చెప్పుకుంటున్న శశి ప్రభ కుట్ర కుతంత్రాలతోనే అంతారము గ్రామం దగ్గర ఉన్న ఐదు ఎకరాలు, విద్యా వికాస్ సమితి ట్రస్ట్ భూముల్లో పదహారు ప్లాట్లను అమ్ముకున్నారు అని వారు పేర్కొన్నారు. ఈ భూముల వ్యవహారం హైకోర్టులో ఉన్నదని వారు పేర్కొన్నారు. కోర్టులో ఉన్నా కూడా శశి ప్రభ ను అడ్డం పెట్టుకొని కొందరు నేతలు ఎదోదో స్టేట్ మెంట్ లు ఇస్తున్నారని వారు మండి పడ్డారు. వాళ్ళ మాదిరిగా మేము అక్రమ సుద్ద దందలు, ఇసుక దందాలు ,భూములను కబ్జాలు చేయడం లేదని అన్నారు. మహారాజ్ ల కుటుంబం జోలికి వస్తే పరిస్థితి వేరే రకంగా ఉంటుందని రాకేష్ మహారాజ్ పేర్కొన్నారు. కోర్టు ఏమీ తీర్పు ఇచ్చిన దానికి అనుగుణంగా ఉంటాం అని వారు పేర్కొన్నారు.

# జిల్లాలో సీఎం.. స్పీకర్‌లు ఉన్న అభివృద్ధి శూన్యం

● మెదక్ ఎంపీ, సభ్యత్వ నమోదు ఇంచార్జి రఘునందన్ రావు



వడ్ల నందుకు సభ్యత్వ నమోదును అందజేస్తున్న ఎంపి రఘునందన్ రావు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ఃబీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించాలని, బీజేపీ సభ్యత్వం తీసుకునేందుకు స్వచ్చందంగా ముందుకు వస్తున్నారని మెదక్ ఎంపీ, సభ్యత్వ నమోదు ఇంచార్జి రఘునందన్ రావు అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా లో సంస్థాగత పర్వం సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024 జిల్లా స్థాయి ప్రారంభోత్సవం బీజేపీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీజేపీ పార్టీ దేశంలో బలపడుతుందని, ప్రధాని సభ్యత్వ నమోదుకు పిలుపు ఇచ్చిన రోజే దేశంలో తెలంగాణ సభ్యత్వ నమోదులో రెండవ స్థానంలో దూసుకుపోయిందన్నారు.వికారాబాద్ జిల్లా లో బీజేపీ పార్టీ క్రియాశీలకంగా పని చేస్తుందని అన్నారు.ఎంపీ ఎన్నికలో గ్రామ స్థాయిలో బీజేపీ కోసం పని చేసిన వారిని గుర్తించి, స్థానిక ఎన్నికలో పోటీలో ఉంటారన్నారు.వికారాబాద్ జిల్లా నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్లు ఉన్న జిల్లా ఎందుకు అభివృద్ధి చెందడం లేదని మండిపడ్డారు. నరేంద్ర మోడీ నాయకత్వం బలపరుస్తామని అన్నారు.సమావేశం అనంతరం శ్రీ అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ వికారాబాద్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ వడ్ల నందు,వివేకానంద రెడ్డి,జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి తదితరులు ఉన్నారు.

# మంబాపూర్ గ్రామంలో మదర్సా నిర్మాణ పనులను అడ్డుకున్న ఇరిగేషన్ ఏ ఈఈ

● కోట్ పల్లి ప్రాజెక్టు కెనాల్ స్థలాన్ని ఆక్రమించుకున్నారని తేల్చిచెప్పిన అధికారి



మదర్సా నిర్మాణాన్ని అడ్డుకుంటున్న అధికారులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10)ఃమంబాపూర్ గ్రామంలో కోట్ పల్లి ప్రాజెక్టు కెనాల్ స్థలాన్ని ఆక్రమించుకొని మాదర్సా నిర్మాణ పనులు చేపట్టారు అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ అధికారులు స్పంధించారు. మంబాపూర్‌లో మదర్సా నిర్మాణం జరిగే ప్రదేశంలో కొలతలు చేసి.. ఈ నిర్మాణం కోట్ పల్లి ప్రాజెక్టుకు సంబందించినది అని తేల్చి చెప్పారు. వెంటనే నిర్మాణ పనులను ఆపాలని ఆదేశించారు. దీంతో నిర్మాణ పనులను ఆపేశారు. ఈ విష యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెలుతామణి తెలిపారు. అయితే ఈ నిర్మాణనానికి సంబంధించి ఎలాంటి అనుమతులు కూడా లేవని గ్రామ కార్యదర్శి సంజీవ్ కుమార్ తెలిపాడు. కానీ నిర్మాణ దారులు మాత్రం తమవద్ద అనుమతులు ఉన్నాయి అని ఏ ఈఈ కి తెలిపారు. ఒకవేళ వారివద్ద నిర్మానానికి సంబంధించి వారి వద్ద ఏమైనా పత్రాలు ఉంటే వికారాబాద్ ఆఫీస్ లో తెచ్చి చూయించాలని తెలిపారు. వీటన్నిటిని పరిశీలించాక ఉన్నతా ధికారులు తదుపరి చర్యలు చేపడుతారు అని తెలిపారు. ఎక్కడైనా కోట్ పల్లి ప్రాజెక్టు కెనాల్ ను ఎవరైనా ఆక్రమించుకున్నట్టు తెలిస్తే తమకు ఫిరియాదు చేయాలని ఏ ఈఈ ప్రజలను కోరారు.

# చెరువు తూముకు గండి... వృధాగా పోతున్న నీరు

## పట్టించుకోని సంబంధిత అధికారులు

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)ః రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చౌడాపూర్ మండల పరిధిలోని ఈర్లవాగుతండా అనుబంధ గ్రామమైన దొంగల మరి చెరువు తూముకు గండి పడి నీరు వృధాగా పోతుందని గత సంవత్సరం నుంచి గ్రామ ప్రజలు, రైతులు చెరువు తూమును మరమ్మత్తు చేసి చెరువు గండిని పూడ్చండని అధికారులకు ఎన్నిసార్లు విన్నపించిన అధికారులు స్పందించకా తూము ద్వారా వృధాగా నీరు పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు నిండి వరి సాగుకు అనుకూలంగా ఉన్న తూము ద్వారా వృధాగా నీరు పోవడం వల్ల వచ్చే వరి పంట సాగుకు నీరు అందకపోవచ్చని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తూమును మరమత్తు చేసి నీరు వృధాగా పోకుండా ఆపాలని అధికారులను గ్రామ రైతులు హీరాచంద్, రాజు, పవన్ తదితరులు కోరుతున్నారు.



వృధాగా పోతున్న నీరు

# తాండూరులో నేడే వినాయక నిమజ్జనం

● నిమజ్జనం ప్రాంతాన్ని సందర్శించిన ఎస్పీ, సబ్ కలెక్టర్



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)ః తాండూరు పట్టణంలో నేడే బుదవారం నాడు వినాయక నిమజ్జనం కార్యక్రమం జరుగనుంది. ఇందుకు సంబంధించి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వచ్చి అన్నీ చర్యలు చేపట్టారు. వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతమైన కోకట్ గ్రామం దగ్గర ఉన్న కాగ్న నది ప్రాంతాన్ని మంగళవారం నాడు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి, సిఐలు సంతోష్ కుమార్, అశోక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు సందర్శించారు. ఈ సందర్భ ంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... వినాయక వేడుకలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది అని అన్నారు. అన్నీ ప్రాంతాలలో బందో బాస్తు చర్యలు చేపట్టి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న, హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి నర్సింహులుతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



పూడూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః అకాల వర్షాల కారణంగా పత్తి, మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు. మండల పరిధిలోని దేవనోనిగూడెం గ్రామనికి చెందిన అనంతయ్య అనే రైతు తన పొలంలో పత్తి పంట సాగు చేసుకున్నాడు వర్షాల కారణంగా పంట సగానికి సగం నేలకొరిగిందని బోరున విలపించారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. పత్తి మొక్కజొన్న తదితర పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి పంట నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఫర్టిలైజర్ షాపులలో మందులు ఎరువులు తీసుకువచ్చి పంటలు సాగు చేస్తే వరదల కారణంగా సాగు చేస్తే పంటలు అప్పులు మిగిల్చి రైతులకు కన్నీరు మిగిల్చాయని వాపోయారు. సంబంధిత వ్యవసాయ అధికారులు ప్రభుత్వం తక్షణమే పంట నష్టం జరిగిన రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# మియాపూర్‌లో ఈనెల 12న, జాబ్ మేళా

● నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి
● జిల్లా ఉపాది కల్పనా శాఖ అధికారిణి ఎం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆద్వర్యంలో ఈ నెల 12న, ఉదయం 11నుంచి 2 గంటల వరకు మియాపూర్ (హైదరాబాద్)లోని ఎస్.ఎల్.ఎం అరుంధతి హైట్స్ థర్డ్ అండ్ ఫోర్త్ ఫ్లోర్‌లలో జాబ్ మేలా నిర్వహిస్తునట్లు ఆ శాఖ జిల్లా అధికారిణి ఎం.రాధిక తెలిపారు. అర్హత, ఆసక్తి గల యువతీ యువకులు ఠఠఠ.ఃజీఛి.జౌఠి.జీ ఞౌట్టబజూ లో పేరు నమోదు చేసుకొని హాజరు కావాలని కోరారు. అదనపు సమాచారం కోసం ఈ ఫోన్ నెంబర్లని 9866465024, 7386809422 సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# సిపిఎం బలోపేతానికి కృషి

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య డిమాండ్



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): నేడు సిపిఎం దోమ శాఖ మహాసభ సందర్భంగా దోమ మండల కేంద్రంలో సిపిఎం జెండా ఆవిష్కరణ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య ఎగురవేయడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ... ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిపిఎం మహాసభలు గ్రామ శాఖ నుండి ఆల్ ఇండియా కమిటీ వరకు మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నేడు దోమ మండల శాఖ మహాసభలు నిర్వహించాము. ఈ మహాసభలో మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలవుతున్నాయో, ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతుంగా, ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో ప్రజలను చైతన్యం చేసే ప్రభుత్వంపై చేసే ఉద్యమాల పోరాటాలపై చర్చించడం జరిగింది. భవిష్యత్తులో దోమ మండలంలో సిపిఎం పార్టీ బలోపేతానికి నా అవకాశాలపై కూడా ప్రణాళికలు పొందించడం జరిగింది. మండలంలో ఇప్పటికీ అర్హులైన రైతులకు 2 లక్షల రుణమాఫీ కానీ రైతులు అనేకమంది ఉన్నారు వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని. ప్రభుత్వము ఆరు గ్యారెంటీలలో వెంటనే సక్రమంగా అమలు చేయాలని. అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఎకరాకు 20వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఇంటి స్థలాలు, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులైన వారికి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎహ్. సత్యయ్య,మహిపాల్ రెడ్డి, రఘురామ్,సత్యయ్య, చెన్నారెడ్డి, మొగులయ్య, వెంకటయ్య, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం మనందరికి స్ఫూర్తిదాయకం

## – ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 10): వీరవనిత చాకలి ఐలమ్మ పోరాటం మనందరికి స్ఫూర్తిదాయకమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ 39 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్లలోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిజాం రాజ్యం పతనానికి పునాదులు వేసిన దీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అదిపత్యవాదంపై ఆయుదం ఎక్కుపెట్టిన యోధురాలు చాకలి ఐలమ్మ అని తెలిపారు. అన్యాయని నిలదీసిన సివంగిని, వివక్షపై వీరోచితంగా పోరాడిన యోధురాలు అని తెలిపారు. ఈకార్య క్రమంలో సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వసంతం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల మండల రజక సంఘం అధ్యక్షులు సి.హెచ్.శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, ప్రభులింగం, మాజీ వార్డు సభ్యులు హరికృష్ణ, మల్లారెడ్డి, రజక సంఘం చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు వై.కృష్ణ, శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు సి.హెచ్. రాజేష్,రాకేష్, రజక యూత్ నాయకులు శ్రీనివాస్, శ్రీరామ్, నరేష్, వెంకట్, రాజు, ప్రశాంత్, దుర్గా ప్రసాద్, యాదగిరి, గోపాల్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.



# ఘనంగా అన్నదాన కార్యక్రమం

మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 10):
వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని నవజ్యోతి యూత్ ఆద్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి పూజలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





# గురుకుల పాఠశాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు

## కడా కార్యాలయం ముందు విద్యార్థుల నిరసన



కడా కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 10): గురుకుల పాఠశాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని విద్యార్థులు నిరసన తెలిపారు. మంగళవారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయం ముందు దౌల్తాబాద్ మండలంలోని నీటూర్, నర్సాపూర్, కౌడీడ్ గ్రామాల విద్యార్థులు కడా కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకుడు పులిందర్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యకు ఆమడ దూరంలో ఉన్న ఆయా గ్రామాల్లోని విద్యార్థులకు విద్యాభివృద్ధి అవకాశాలు కల్పించాల్సింది పోయి త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతుండగా అడ్డుకోవడం సమంజసం కాదని ఆరోపించారు. ఆయా గ్రామాల దుస్థితి తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి గురుకుల పాఠశాలను మంజూర్ చేశారని, కానీ కొంత మంది వ్యక్తులు తప్పుడు మాటలతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలతో విద్యార్థులకు అన్యాయం చేయరాదన్నారు. అనంతరం అక్కడి నుంచి అంబేడ్కర్ చౌరస్తాలో విద్యార్థులు ధర్నా నిర్వహించగా పోలీసులు అక్కడికి చేరుకొని స్టేషన్‌కు తరలించారు.

ఈ కార్యక్రమంలో మహేశ్, రాఘవేందర్, నరేశ్, జావీద్, పరమేశ్, చాంద్‌పాష, కృష్ణ, శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ నర్సిములు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనుల బిల్లుల పరిశీలన పూర్తి చేసి సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10):అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనుల బిల్లుల పరిశీలన పూర్తి చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనుల రికార్డుల పరిశీలనను ప్రత్యేక అధికారులు కలెక్టర్ సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 924 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని, ఇప్పటికే 450 పాఠశాలకు సంబంధించి చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాల భవనాల మరమ్మత్తులు, త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన పనుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారుల సూచించారు. రికార్డుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసినట్లయితే పాఠశాలల్లో చేపట్టిన పనులకు త్వరలోనే చెల్లింపుల ప్రక్రియ చేపట్టేందుకు వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంబి (మెజర్మెంట్ బుక్) రికార్డుల ప్రక్రియను కలెక్టర్ ప్రతీక్ జైన్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డీఈఓ రేణుకా దేవి, అమ్మ ఆదర్శ పాఠశాల ప్రత్యేక అధికారులు, ఇంజనీర్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

## ● శంషాబాద్ డీసీపీ రాజేశ్



వినాయక మండపాల నిర్వాహకులతో మాట్లాడుతున్న శంషాబాద్ డీసీపీ రాజేశ్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని శంషాబాద్ డీసీపీ రాజేష్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను స్థానిక ఏసీపీ రంగ స్వామి, పట్టణ సీఐ విజయ్‌కుమార్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మండపాల నిర్వాహకులతో మాట్లాడుతూ.. వినా యక మండపాల నిర్వహకులు పోలీసుల సలహాలు, సూచనలు పాటించాల న్నారు. అందరు శాంతియుత వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేయాలన్నారు. ఏదైనా సమస్యలు తలెత్తితే డయల్ 100కు గానీ, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సమాచారం అంధించాలని అన్నారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు పాటిస్తూ, పోలీసులకు సహకరిం చాలని ఆయన సూచించారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజస్థాన్ సేవా ట్రస్ట్ రాంమందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శంకర్‌లాల్‌లావోటీ, జగధీశ్ శర్మ, కృష్ణ కుమార్, గజానంద్, తదితరులు ఉన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను.
కావలసిన సెంటర్లు
ఇబ్రహీంపట్నం, చౌదరిగూడ,
ఆదిభట్ల, మంచాల,
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9000116345
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ : వేముల శ్రీనివాస్ రెడ్డి

● నిజాం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం చేసిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ : మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉదండపురం సత్యనారాయణ



మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) :తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ పురపాలక సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలదండ వేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వరంగల్ జిల్లాలోని కృష్ణాపురం గ్రామంలో 1919లో జన్మించారు. తెలంగాణ ప్రాంతంలో నైజాం రాజరిక వ్యవస్థ ఉండేదని ఆ రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఆ రోజు తెలంగాణ సాయుధ విరోచిత పోరాటం జరిగింది.



విస్నూర్ దొర దౌర్జన్యాలకు, వేధింపులకు వ్యతిరేకంగా ఐలమ్మ కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని పసికట్టిన విస్నూర్ దొర ఐలమ్మపై అనేక బూటకపు కేసులు పెట్టి ఆమెకు అనేక రకాలుగా వేధింపులకు గురి చేశారు. ఐలమ్మ ఎక్కడ బెదరకుండా దొరకు వ్యతిరేకంగా పార్టీలోచేరి ఆయుధాన్ని బట్టి రజాకర్లలతో పోరాటం చేశారు. ఈ పోరాటంలో అంతిమంగా ఐలమ్మ విజయం సాధించారు. దొర కక్షకట్టి ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్ని నిర్బంధాలు పెట్టిన వాటిని తట్టుకొని బంధుక్ బట్టి నైజం రజాకర్లకు వ్యతిరేకంగా రైతులను కూలీలను యువకులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరటం నిర్వహించారు. దీంతో విస్నూర్ దొరతోక ముడిచాడు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులలో చాకలి ఐలమ్మకి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపాడు. అనంతరం మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పిట్ల లక్ష్మణరావు మాట్లాడుతూ అట్టడుగు కులంలో పుట్టి ఆ రోజుల్లో భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనితపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సిద్ధి కోసం కంకణ బద్దులై పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పంజగారి ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉదండపురం సత్యనారాయణ, శ్రీనివాస్, రాఘవేందర్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, సంతోష్, శంకర్, వెంకటేష్, రాజశేఖర్ రెడ్డి, మల్లేష్‌లు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల రికార్డులు స్వాధీనం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్, 10): ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనమైన అవుశాపూర్, అంకుశాపూర్, ఎదులాబాద్, మాదారం, మర్పల్లిగూడ, ఘణాపూర్ గ్రామాల రికార్డులను మున్సిపాలిటీ కమిషనర్ సాబేర్ అలీ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఆయా గ్రామాలకు వెళ్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ సమక్షంలో ఆయన రికార్డులను స్వాధీనం చేసుకొగా, ఆ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వారిని శాలువాతో సత్కరించారు. పంచాయతీ పేరిట ఉన్న బోర్డులను తొలగించి మున్సిపాలిటీ బోర్డులు ఏర్పాటు చేశారు.

## బొంపల్లి గ్రామంలో గడ్డి మందు పిచికారీ



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః

దోమమండల పరిధిలో ని బొంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మీనా గడ్డి మందు పిచికారీ చేయించారు. గ్రామములో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకవస్తే సమస్యలు పరిష్కరిస్థానాన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,పరిశుభ్రంగా లేకపోవడం వల్లనే దోమలు ఎక్కువ అవడం వలన రోగాలకు గురి అవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా తన చుట్టువున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నర్సింలు, మొగులయ్య, శ్రీను, తహెర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో తెలుగు శాఖ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం శామీర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో తెలంగాణ భాష గొప్పతనాన్ని, కాళోజీ నారాయణరావు చేసిన కృషిని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తెలంగాణ భాష, యాసల గొప్పతనాన్ని తెలుపుతూ పాటలు, ఉపన్యాసాలు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. చేతన, తెలుగు అధ్యాపకులు డా. వి. హర్షిత, వి. మేఘ స్రవంతి, జి. ధనవేని, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన బత్తిని ఈశ్వర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, బత్తిని కృష్ణ గౌడ్ మనుమడు శివ గౌడ్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, శామీర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



## డీసీసీబీ ఛైర్మన్‌ను సన్మానించిన పీఏసీఎస్ ఛైర్మన్ కే.శివకుమార్‌గుప్త



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 10): మహబూబ్ నగర్ డీసీసీబీ ఛైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డిని కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ కటకం శివకుమార్‌గుప్త సన్మానించారు. మంగళవారం నారాయణపేట్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సహకార సంఘం సమీక్షా సమావేశంలో పాల్గొన్న డీసీసీబీ ఛైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్‌రెడ్డిని ఆయన పూలమాలలు, శాలువాతో సన్మానించారు.

## రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మైమూద్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 10): ఈ నెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ కొడంగల్ నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మైమూద్ తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 17 వరకు కొడంగల్ సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. వారోత్సవాలకు నియోజకవర్గంలోని అన్నీ మండలాల కార్యర్శులు, కౌన్సిలర్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు హాజరు కావాలని కోరారు.

## విద్యార్థులకు నాస్-2024 మాక్ పరీక్షలు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 10): జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రాష్ట్రం, జిల్లా, మండల స్థాయిల్లో నాస్-2024 మాక్ పరీక్షలు నిర్వహిస్తుందని జీహెచ్‌ఎం హరిలాల్ తెలిపారు. అందులో భాగంగా మంగళవారం బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6, 9 తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలో 214 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ ఇంచార్జ్ నామ్యానాయక్, కాశయ్య, రమేశ్, ఏజాజ్ అహ్మద్, క్రిష్ణ, రిజ్వాన, బాకారం మల్లయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ ఛైర్మన్‌ను కలిసిన పీఏసీఎస్ ఛైర్మన్ జయక్రిష్ణ



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 10): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట పీఏసీఎస్ ఛైర్మన్ మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో డీసీసీబీ ఛైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీకి నిధులు కేటాయించాలని కోరగా తప్పకుండా నిధుల మంజూర్‌తో ఆదుకుంటామని తెలిపినట్లు జయక్రిష్ణ తెలిపారు. ఇందుకు గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీబీ కార్యాలయంలో ప్రత్యేక అర్జీలతో రావాలని సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి రమేశ్, సిబ్బంది ఉన్నారు.

# వినాయకుడి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## – తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణనాథుడి కరుణాకటాక్షంతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. భక్తిభావాలు, దైవ చింతనలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని, సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు ఆద్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటి నవచైతన్య కాలనీలో బుద్ధినాథ్ గణేష్ ఉత్సవకమిటి, జిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవ మండపాన్ని మంగళవారం గోలి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి నాయకులు, భక్తులతో కలిసి ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని గోలి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రగతి, ప్రస్థానానికి విఘ్నాలు రాకుండా చూడాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిభావాల పెంపుకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన వివరించారు. అంతకుముందు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డితో పాటు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, ఏఎంసి మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ సురమల్ల సుభాష్ తదితరులను ఉత్సవకమిటి సభ్యులు, జిఎస్ఆర్ యువసేన నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, ఉత్సవకమిటి సభ్యులు కాంటం వెంకటయ్య, కోట శ్రీను, రూపం వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుభాష్, సతీష్, దేవేందర్, రమేష్, లడ్డు, మహేష్, జంగయ్య, శివ, కార్తీక్, చింటూ, భరత్, జగన్, గణేష్, భీమయ్య, సుధాకర్, రాఘువేందర్, గోపి, లండం శివ, దేవరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ మార్కింగ్‌తో ఆందోళనలో గుడితాండవాసులు

★తాండ తొలగించకుండ చర్యలకు ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి ఇటీవలే ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతి పరిధిలోని గుడితాండ పక్కన సర్వే మార్కింగ్ చేశారు. దీంతో గుడితాండ రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణంలో తొలగించనున్నట్లు ప్రచారం జరుగుతుండడంతో తాండవాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం తాండవాసుల ఆందోళనను గుర్తించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గుడితాండను సందర్శించి త్రిబుల్ ఆర్ మార్కింగ్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ నిర్మాణానికి ఇప్పటికే మూడు సర్వేలు చేసి మార్కింగ్ చేశారని, ఒకవేళ గుడితాండ సమీపంలో చేసిన మార్కింగ్ ప్రభుత్వం ఫైనల్ చేసినట్లయితే గుడితాండ తొలగంపుకు గురికాకుండ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తగిన చర్యలు చేపడ్తానని ఆయన తాండవాసులకు భరోసానిచ్చారు. గుడితాండను సందర్శించిన సమయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి వెంట ఎస్.ఐ వెంకటేష్, మేడిగడ్డ తాండ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్‌నాయక్, కెఎన్ఆర్ యువసేన నాయకులు విజయ్‌రాథోడ్, తాండవాసులు పాల్గొన్నారు.

## మార్కెట్ ధరకే భూమిని కొనుగోలు చేశాను

★బీటెక్ పూర్తి చేసిన వ్యక్తి తన ఇష్టపూర్వకంగానే సేల్ డిడ్ ద్వారా భూవిక్రయం చేశాడు

★భయపట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తప్పుడు ఆరోపణలు సరికావు : కొప్పుల కిరణ్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): మాడ్గుల మండలం నాగిళ్ల రెవెన్యూగ్రామ శివారు సర్వే నెంబర్ 521/2 లో గల 22 గుంటల భూమిని ఫిరోజ్‌నగర్ గ్రామానికి చెందిన యాతం శివ అనే వ్యక్తి నుండి మార్కెట్ ధరకే 22లక్షల రూపాయలు చెల్లించి కొనుగోలు చేశానని కడ్తాల్ మండలం చరికొండ గ్రామానికి చెందిన కొప్పుల కిరణ్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ యాతం శివ అనే వ్యక్తి అతని కుటుంబ అవసరాల నిమిత్తం తన పేరిట ఉన్న సర్వే 521/2లోని 22గుంటల భూ విక్రయానికి ముందస్తుగా 2020 సంవత్సరంలో తన వద్ద 3 లక్షల రూపాయలు, 2021 సంవత్సరంలో 11లక్షల రూపాయలు అదేవిధంగా 2022 సంవత్సరంలో 6లక్షల రూపాయలు ముందస్తుగా తీసుకోవడం జరిగిందని, ఈ యేడాది ఏప్రిల్ 19న ఇట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో బకాయి ఉన్న 2 లక్షల రూపాయలు చెల్లించగా సదరు వ్యక్తి తన ఇష్ట పూర్వకంగా విక్రయించినట్లు కిరణ్‌గౌడ్ తెలిపారు. అయితే గత కొన్ని రోజుల నుండి యాతం శివ, ఆయన తండ్రి జంగయ్యలు నేను వారినుండి భయభ్రాంతులకు గురిచేసి 22 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు దుష్ప్రచారానికి ఒడిగడుతున్నారని వాపోయాడు. సదరు భూమి కొనుగోలుకు చెందిన డబ్బుల గురించి శివతో తాను వ్రాయించుకున్న బాండ్ పేపర్ ఆధారాలతో తాను ఎక్కడికి రావడానికైనా సిద్ధంగా వున్నట్లు, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని, తనపట్ల జరుగుతున్న దుష్ప్రచారంతో పాటు భూ కొనుగోలు అనంతరం జరుగుతున్న విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నట్లు కొప్పుల కిరణ్‌గౌడ్ పేర్కొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### – బీజేఎంపీ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10) : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తె లంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ.. ఆయన తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చిందని గుర్తు చేశారు. ఐలమ్మ భూమిని కాజేయాలని, ఆమె పండించిన పంటను గూండాలతో కొల్లగొట్టించాలని చూశాడని అన్నారు. ఐలమ్మ ఆంధ్ర మహసభ నాయకత్వంలో ఎర్రజెండా పట్టారని గుర్తు చేశారు. అలాంటి మహానీయురాలిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, పి.రాజు, పరమేష్‌కుమార్, వెంకటేష్, ఎన్.భారత్‌కుమార్, అంజుల రాజ్‌కుమార్, కృష్ణ రజక తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో వీరనారీ చాకలి ఐలమ్మకు ఘన నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): తెలంగాణ సాయుధ పోరాట వీరనారీ చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో రజకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీశైలం–హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు హనుమాన్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘువేందర్, వివిధ పార్టీల నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, మంగళపల్లి నర్సింహ్మా, రజక సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు వెంకటయ్య, సోమరాజు శేఖర్, కరుణాకర్, బాల్‌రాజ్, గిరి, నర్సింహ్మా, వెంకటేష్, మహేష్, మధు, శంకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల తెగువ చాకలి ఐలమ్మ మాజీ ఎంపీపీ జయమ్మ





శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10) : తెలంగాణ వీర నారీమణి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్బంగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర గ్రామంలో రజక సంఘం ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి శంషాబాద్ మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పూలవమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ మాట్లాడుతు... తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భక్తికోసం, వెట్టిచాకిరి, విముక్తి కోసం రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ తెగువ వీరనారీమణి చాకలి ఐలమ్మ అని కొనాయాడారు. ఐలమ్మ తెగువను ఆదర్శంగా తీసుకుని మనం సామాజిక పోరాటాలపై తెగువ చూపించాలని ఈ సందర్బంగ ఆమె అన్నారు. ఐలమ్మ జీవితం తెలంగాణ మహిళలకు ఆదర్శమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దిద్యాల శ్రీనివాస్, డి.నర్సింహా, పీఏసీఎస్ సభ్యులు గౌతమ్, అశోక్, అంజయ్య, నారాయణ, పోచయ్య, కుమార్, స్వామి, విధ్యాచరణ్, అంజయ్య, బాలయ్య, శంకరయ్య, రాములు, కిష్టయ్య, శ్రీను, బలవంత్‌రెడ్డి, రాజు, సిద్దార్థ్, ఆంజనేయులు, శశికాంత్, శ్యామ్, సతీష్, శేకర్, రాఘువేంద్ర, ప్రవీణ్, శ్రీకాంత్, రమాకాంత్, శ్రీశైలం, భరత్, నరేష్ తదిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువత ఆత్మహత్యలకు పాల్పడొద్దు

### –దళితస్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గడ్డం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 10)ః చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని దళితస్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గడ్డం అన్నారు. దళితస్త్రీశక్తి ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్ల మోడల్ స్కూల్ బాలికల ఉన్నత పాఠశాల, చన్‌వెల్లి, తాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ఆత్మహత్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... యువత చిన్నచిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడొద్దని, జ్ఞానవంతులై విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. పేదలకు చదువు ఒక్కటే ఆయుధమని తెలిపారు.కులం, మత, వర్గ బేదాలను పక్కన పెట్టి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తెచ్చే యోధులు కావాలని సూచించారు. పిల్లలకు నాణ్యమైన బాల్యం, విద్య అందించడం ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అన్నింటికంటే ముఖ్యమన్నారు. బాలబాలికలు మోసపూరితమైన ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. యువత గంజాయి, ఫెవికల్, వైట్నార్ లాంటి మత్తు పదార్థాలకు, సెల్‌పోన్, టివీ, సినిమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో దళిత స్త్రీశక్తి నాయకులు నర్సింలు, విజయ్ తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తి గొప్పది–బీజేపీ యువనాయకులు వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 10)ః చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తి గొప్పదని బీజేపీ యువనాయకులు వైభవ్‌రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్థంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ నిరంతరం పోరాడారని తెలిపారు. ధీరవనిత చాకలి ఐలమ్మ పోరాటాన్ని మహిళలు స్పూర్తిగా తీసుకోవాలన్నారు. మహానీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని, తెలంగాణలో భూపోరాటానికి నాంది పలికిందన్నారు. నేటితరం యువతీయువకులు చాకలి ఐలమ్మ జీవితాన్ని స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రాసేనారెడ్డి, రజక సంఘం సభ్యులు ప్రశాంత్, క్రిష్ణ, రాజు, శ్రీనివాస్, శ్రీరామ్, శివకుమార్, నరేష్, రాజు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్
- బదిలీ అయిన లెక్చరర్ల స్థానంలో మూడు నెలలైతున్న వారి స్థానంలో రాని లెక్చరర్లు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో లెక్చరర్లను నియమించాలని విద్యార్థులతో కలిసి కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా



కళాశాల ప్రిన్సిపాల్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్

మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) :విద్యా సంవత్సరం ప్రారంభమయినప్పటి నుంచి నేటి వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు గత నాలుగు నెలల నుంచి లెక్చరర్లు లేక విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ గతంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్య బోధించిన లెక్చరర్లు బదిలీపై వెళ్లిన వారి స్థానంలో మూడు నెలలు గడుస్తున్నా వారి స్థానంలో ఇప్పటివరకు ఒక్క లెక్చరర్ పోస్టు సైతం జూనియర్ కళాశాలలో భర్తీ కాలేదని అన్నారు. లెక్చరర్లను భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీంతో విద్యార్థులకు సంబంధించిన సబ్జెక్టును బోధించే లెక్చరర్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎందుకు చేరామో అనే గందరగోళంలో ఉన్నారని రాథోడ్ సంతోష్ తెలిపారు. మరికొన్ని రోజులైతే జూనియర్ కళాశాల విద్యార్థులకు పరీక్షల సమయం వస్తుందని విద్యను బోధించే అధ్యాపకు లేకపోవడంతో పరీక్షల్లో విద్యార్థులు ఏ పరీక్షలు రాస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అడ్మిషన్లు తీసుకొని బాగా చదువుకోవాలని ఎన్నో కలలు కని తీరా చూస్తే విద్యార్థిని విద్యార్థులకు కలలు కలగానే మిగిలిపోయేటట్టు కనిపిస్తుందన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ కళాశాలలో ఖాళీ ఉన్న లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేసి సక్రమంగా విద్యార్థులకు విద్య బోధించే లెక్చరర్లను చెప్పే విధంగా కేటాయించాలని కోరారు లేదంటే చలో సెక్రటేరియట్ నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్లను జాయిన్ చేయించాలని కళాశాల ప్రిన్సిపల్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సుమన్, బాబు, శ్రీకాంత్, రమేష్, అరవింద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లవ్వకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా...

- సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- మల్లవ్వను కలిసి మాట్లాడి భరోసా ఇచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



మల్లవ్వను పరామార్శిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



మల్లవ్వకు ఆర్థిక సహాయం అందిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10). వికారాబాద్ జిల్లా పరిగి మండలం చిగురాలపల్లిలో మల్లమ్మ అనే వృద్ధురాలు ఉండడానికి ఇల్లు లేక మరుగు దొడ్డిలో ఉంటుందనే విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి చలించిపో యారు. తక్షణమే ఆమెకు ఉండడానికి ఇంటిని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్కు ఆదేశించారు. దీంతో మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చిగురాల్ పల్లిలో నివాసం ఉంటున్న మల్లవ్వ ఇంటిని పరిశీలించారు. ఇల్లు లేక ఎనిమిదేళ్లుగా మరుగుదొడ్డిలో నివాసముంటున్న మల్లమ్మకు ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఉంటారా అని అడిగారు దీంతో మల్లమ్మ సమాధానమిస్తూ ఇల్లు కట్టిస్తే ఉంటానని లేదంటే ఇక్కడే మరుగుదొడ్డిలోనే ఉంటానని స్పష్టం చేసింది. ప్రభుత్వం నుండి తప్పకుండా ఉండటానికి ఇంటి నిర్మాణానికి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మల్లవ్వకు కొంత ఆర్థిక సహాయం అందించారు.

# ఆ గ్రామాల ప్రజలు మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయాన్ని సంప్రదించండి : కమిషనర్ బట్టు నాగిరెడ్డి

- సిడిఎంఏ ఆదేశాల ప్రకారం ఆ గ్రామ పంచాయతీల రికార్డులను స్వాధీనం చేసుకున్న మేడ్చల్ పురపాలక సంఘం అధికారులు



రాయిలపూర్ గ్రామంలో కమిషనర్ నాగిరెడ్డితో మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్, కౌన్సిలర్లు

మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) :రాయిలపూర్, పూడూర్ గ్రామాలను మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో విలీనం చేస్తూ సిడిఎంఏ ఆదేశాల ప్రకారం మంగళవారం మేడ్చల్ పురపాలక శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు రాయిలపూర్, పూడూర్ గ్రామ పంచాయతీలలో ఉన్న రికార్డులను సంబంధిత అధికారుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు మేడ్చల్ పురపాలక శాఖ కమిషనర్ బట్టు నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయిలపూర్, పూడూర్ గ్రామ పంచాయతీలు మేడ్చల్ పురపాలక సంఘంలో విలీనమయినందున రెండు గ్రామాల ప్రజలు జనన, మరణ ధృవ పత్రాలు, గృహ నిర్మాణాల అనుమతి, నూతన ఇంటి నెంబర్, మ్యూటేషన్, నీటి కనెక్షన్, పెన్షన్, మొదలైన ధరఖాస్తుల కొరకు మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికనర్సింహా రెడ్డి, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు మర్రి శ్రీనివాస్ రెడ్డి, జంగ హరికృష్ణ యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహా రెడ్డి, రాయిలపూర్, పూడూర్ గ్రామ పంచాయతీల మాజీ సర్పంచ్లు,మాజీ ఉప సర్పంచ్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



పూడూర్ గ్రామంలో కమిషనర్ నాగిరెడ్డితో మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్, కౌన్సిలర్లు

# జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి... " ప్లాన్ ఇండియా జాతీయ అవార్డు "



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(సెప్టెంబర్,10) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్లాన్ ఇండియా అందించే జాతీయ పురస్కారాలలో రెండవ బహుమతి అందుకోవడం గర్వకారణంగా ఉందని సంస్థ చైర్మన్ ఏ ఎం రాజా రెడ్డి తెలిపారు. అంతకుముందు గణతంత్ర దినోత్సవం లోనూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న విషయాన్ని గుర్తు చేశారు. బాలల సంరక్షణ హక్కులు, రెస్క్యూ ప్రమాదాల నుంచి కాపాడటం, పునరావాసం,సంరక్షణ వంటి సంక్షేమాల్లో జిల్లా కమిటీ కృషి చేస్తున్నందుకు ప్లాన్ ఇండియా రన్నర్ గా నిలిచినట్లు తెలిపారు. బాలల సంరక్షణ కోసం చట్టాల అమలులో నిబద్ధతతో పనిచేస్తుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల సంరక్షణ యూనిట్ చైల్డ్ లైన్ 1098 భరోసా వంటి కమిటీల సహకారం తో గొప్ప ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎన్ రామ్మోహన్, నాగ జయశ్రీ, ఎం అర్చన పాల్గొన్నారు.




# గ్రామ పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్న మున్సిపల్ అధికారులు

**నేటి నుంచి గ్రామపంచాయతీలు వార్డు కార్యాలయాలుగా మార్పు**



కీసర,మేజర్ న్యూస్(సెప్టెంబర్, 10):కీసర మండలంలోని గ్రామ పంచాయతీలు నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల లో విలీనం అయిన విషయం పాఠకులకు విధితమే.. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోకి నర్సంపల్లి, తిమ్మాయిపల్లి, చిర్యాల, కీసర, యాద్గార్పల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాలను విలీనం చేశారు. మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు గ్రామపంచా యతీ అధికారుల నుండి అధికారికంగా రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. నేటి నుంచి దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోకి ఈ గ్రామాలు రానున్నాయని కమిషనర్ నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల కార్యాలయాలపై మున్సిపల్ కార్యాలయంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు. అలాగే...నాగారం మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే గోధుమకుంట, కరీం గూడా, రాంపల్లి దాయరా, బోగారం గ్రామపంచాయతీల నుండి అధికారికంగా రికార్డులను నాగారం మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్ర కుమార్ స్వాధీనం చేసుకున్నారు. అన్ని గ్రామ పంచాయతీల బోర్డులు తొలగించి మున్సిపల్ కార్యాలయం బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దమ్మయి గూడ మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, తిమ్మాయపల్లి ప్రత్యేక అధికారి గ్యామనాయక్, పంచాయతీ కార్యదర్శిలు గీత, నారాయణ గౌడ్, ప్రత్యేక అధికారి బి. శ్రీనివాస్ సి డి ఎం ఏ, ఎంపీ ఓ నందకిషోర్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ రఘు, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, గంగన్న, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన మౌళిక సౌకర్యాలను కల్పించడమే మున్సిపాలిటీ ధ్యేయం

### శామీర్ పేట గ్రామ పంచాయతీని తూంకుంట మున్సిపల్లోకి విలీనం చేసుకొని చార్జ్ తీసుకున్న కమీషనర్ వెంకటగోపాల్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 10) : ప్రజలకు మెరుగైన వసతి, సౌకర్యాలను కల్పించి అభివృద్ధి పర్చడమే మున్సిపాలిటీ శాఖ ధ్యేయమని తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెం కటగోపాల్ అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం శామీర్ పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా మున్సిపల్ స్పెషలాఫీసర్ జోన్న ఆధ్వర్యంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ పంచాయతీ రికార్డులను సీజ్ చేసి ఆదీనంలోకి తీసుకుని పంచాయతీ అధికారుల నుంచి చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మున్సిపల్ స్పెషలాఫీసర్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీగా విడిపోయి ఇక నుంచి శామీర్ పేట గ్రామపంచాయతీ నూతనంగా తూంకుంట మున్సిపల్ పరిధి ఆదీనంలో పరి పాలన సాగుతుందని వివరించారు. శామీర్ పేట పంచాయతీ కార్యాలయం ఇక నుంచి తూంకుంట మున్సివలక్కు వార్డు కార్యాలయంగా కొనసాగుతుందని వారు తెలిపారు. శామీర్ పేట వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండ అందుబాటులో, అనుకూలంగా తూంకుంట మున్సిపల్ నుంచి ఉత్తమ పౌర సేవలను అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. ప్రజలకు అత్యుత్తమ సేవలను కల్పించడమే పురపాలక శాఖ లక్ష్యమని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మమతాబాయి, ఎంపీఓ వినూత్న, పం చాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, తూంకుంట మున్సిపల్ మేనేజర్ శ్రావణ్కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

**బాబాగూడ, బొమ్మరాశిపేట గ్రామపంచాయతీలనూ తూంకుంట మున్సిపల్ ఆదీనంలోకి.....** అలాగే మంగళవారం సాయంత్రం మున్సిపల్ శాఖ జిల్లా స్పెషలాఫీసర్ జోషు, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ లు శామీర్ పేట మండల పరిధిలోని బాబాగూడ, బొమ్మరాశిపేట గ్రామపంచాయతీ కార్యాలయాలకు వెళ్ళి పంచాయతీ రికార్డులను సీజ్ చేసి ఆదీనంలోకి తీసుకుని పంచాయతీ అధికారుల నుంచి చార్జ్ తీసుకున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



కీసర, మేజర్ న్యూస్:కీసర మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంఈఓ జి. శశిధర్ అధ్యక్షతన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎంపీడీఓ గ్యామా నాయక్ పాల్గొని మాట్లాడుతూ... సమాజంలో ఉత్తమైన స్థానం గురువులకు మాత్రమే ఉన్నదన్నారు. భావి భారత తరాన్ని దేశాన్ని ఉన్నతంగా నిలబెట్టే బాధ్యత ఉపాధ్యాయులదని తెలిపారు . సమాజంలో ఏ ఉద్యోగి నిర్లక్ష్యం వహించిన కొంత మేర మాత్రమే నష్టం కలుగొచ్చు కానీ, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం మాత్రం ఒక తరాన్ని నష్ట పరచవచ్చు నన్నారు. తద్వారా అపార నష్టం సంభవించవచ్చు అన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ... ఈ అవార్డుతో మా బాధ్యతలు మరింత పెరిగాయని తెలుపుతూ తమను గుర్తించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ...... ఉపాధ్యా యులు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంత రం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మధునా దేవి టి ఎస్ ఆర్ ఎస్ కీసర గుట్ట, సంధ్య ఎస్ ఏ జడ్పీహెచ్ఎస్ నాగారం, అనిత పిడి జడ్పీహెచ్ఎస్ చీర్యాల్,రాధిక ఎస్ జిటిఎంపియుపిఎస్ అహ్మద్ గూడ,వీరితో పాటు కీసర మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సుధాకర్ రెడ్డి ఎస్ ఏ ఎం పి యు పిఎస్ అహ్మద్ గూడ, జి. జ్యోత్స్న ఎస్జిటి ఎం పి పి ఎస్ కీసర, సి. హెచ్ కొండల్ ఎస్జిటి ఎంపీపీ ఎస్ కీసర, గార్లను కీసర మండల పక్షాన ప్రత్యేకంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ శశిధర్, ఎంపీడీఓ గ్యామనాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి : తాళ్లపల్లి రమేష్ గుప్త

### ● ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్కు వినతి పత్రం అందజేసిన రమేష్ గుప్త

మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) :
మేడ్చల్ ఎక్సైజ్ శాఖ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ మద్యం దుకాణాలు ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో ఉన్నాయని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్కు సమాచార హక్కు చట్టం 2005 ప్రజా ఐక్యవేదిక అధ్యక్షులు తాళ్లప ల్లి రమేష్ గుప్త మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో రోజువారి కూలీలతో పాటు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే యువత బెల్ట్ షాపుల్లో మద్యం సేవించి మద్యానికి బానిసలైతున్నారని ఆయన లిఖితపూర్వకంగా తెలిపారు. అనంతరం ఆయన యువత పాఠశాలలు, కళాశాలలు మానేసి మద్యానికి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని బెల్ట్ షాపుల్లో మద్యం సేవించి ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతూ ప్రమాదా లకు గురై చనిపోతున్నారని ఇప్పటికైనా వెంటనే అక్రమంగ నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను మూసివేయాలని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్కు అందజేసిన వినతిపత్రంలో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.




# నూతన టీపీసీసీ రథసారధిని కలిసిన ఉదండపురం సత్యనారాయణ



**నూతన టీపీసీసీ రథసారధి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను కలిసిన ఉదండపురం సత్యనారాయణ**

మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైన శుభ సందర్భంగా మేడ్చల్ మండల మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదండపురం సత్యనారాయణ హైదరాబాదులో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలవా కప్పి మార్యాదపూర్వకంగ కలిశారు. నూతన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలపై చర్చించారు. రానున్న కాలంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీసుకోవలసిన అంశాలపై చర్చించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం శివశంకర్, రామన్నగారి సంతోష్ గౌడ్లు ఉన్నారు.

# కీసరలో చాకలి ఐలమ్మ వర్ధంతి



కీసర,మేజర్ న్యూస్:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు కీసరలో వైభవంగా జరిగాయి. కీసర మండల రజక సంఘం నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ...... చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# దేశము కోసం ధర్మం కోసం ముందుకు రావాలి

- **ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలను ఆపాలి**
- **వినూత్న కథాంశంతో నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీ**
- **దత్తాత్రేయను కలిసిన చిత్ర యూనిట్ సభ్యులు**

సోమాజిగూడ/మేజర్ న్యూస్:
కె.కె. పిక్చర్స్ బ్యానర్ లో కాశెట్టి కుమార్ నిర్మాతగా యం.వీ. సతీష్ కుమార్ దర్శ త్వంలో ప్రొడక్షన్ నెం 1 చిత్రం తెలుగు, హిందీ తమిళ్ మలయాళం కన్నడ భాషల్లో పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతుంది. అదివారం హైదరాబాద్ రాజ్ భవన్, గవర్నరు బంగ్లాలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా చిత్ర యూనిట్ సభ్యులు కలిసారు. ప్రస్తుత నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం విశేషాలు గురించి గౌరవ గవర్నర్ బండారు దత్తాత్రేయ పంచుకున్నారు. సనాతనవైదిక సంప్రదాయం రారున్న రోజుల్లో ఎలా ఉంటుంది? దేశము కోసం ధర్మం కోసం ప్రతి మనిషీ ఏమీ చెయ్యాలీ? ప్రస్తుతము నేటి యువత ధర్మం కోసం ఏమీ చేస్తున్నారు? నేటి ఆడపిల్లలు పై జరిగే అత్యాచారాలను ఎలా ఆపాలి మో.. ఆసక్తికర చిత్ర విశేషాలు దర్శకుడు యం.వీ. సతీష్ కుమార్ తెలియజేశారు. చాలా సంతోషము, మంచి ప్రయత్నం అని హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు చిత్ర యూనిట్ వారికి అభినందనలు చేశారు.